జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

సోమవారం | 28-4-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 322 పేజీలు: 4 వెల : రూ.7









# జగన్..
# నా శ్వాస..ధ్యాస

**-సస్పెన్షన్ తాత్కాలికం - ప్రజల కోసం మళ్లీ బరిలోకి**

**-ప్రజల దీవెనలే నా బలంగా.. మళ్లీ మీ ముందుకు వస్తా - ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్**



(టెక్కలి)

పార్టీ నుంచి సస్పెన్షన్ వచ్చినా ప్రజల దీవెనలతో ముందుకు సాగుతానని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ గంభీరంగా ప్రకటించారు. తనకు జీవితాన్నిచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా జగన్‌మోహన్ రెడ్డికి తల వంచి కృతజ్ఞతలు తెలిపారు. “సంక్షోభాల్లో నీడలా నిలిచిన పార్టీకి మక్కువ తగ్గదు. వ్యక్తిగత కారణాలతో తప్ప, నేను పార్టీకి మచ్చ తలపెట్టే పని చేయలేదు” అని స్పష్టం చేశారు.

రాజశేఖర్ రెడ్డి ఆశయాలను, జగన్ నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకుని పని చేశానని, తాను ఎల్లప్పుడూ ప్రజాసేవకే అంకితుడినని పేర్కొన్నారు. “పాతికేళ్ల ప్రజాసేవ ప్రయాణంలో ఒక్కడుగు వెనక్కి వేయలేదు. అవినీతి దగ్గరికి కూడా వెళ్లలేదు,” అంటూ భావోద్వేగంతో చెప్పారు.

సస్పెన్షన్ తాత్కాలికం మాత్రమేనని, అది తన ప్రస్థానాన్ని ఆపలేదని హృదయ భావపూర్వకంగా చెప్పారు. ఇకపై గ్రామం గ్రామం తిరుగుతూ, ప్రతి ఇంటి తలుపు తట్టి, ప్రజలను కలిసి, వారి ఆశీర్వాదం పొందతానన్నారు.

“టెక్కలి ప్రజల పాదాలకు సాష్టాంగ నమస్కారం. నా ఊపిరి ఉన్నంత వరకు వారి సేవలో నేను నిలిచేను” అని ధీమాగా చెప్పారు.

చివరగా.. తన రాజకీయ జీవితం బలపడేందుకు అవకాశమిచ్చిన జగన్మోహన్ రెడ్డికి మరోసారి కృతజ్ఞతలు తెలిపారు.



## వడదెబ్బకు గురై జీడి రైతు మృతి



**సోంపేట, ఏప్రిల్ 27(వార్త):** ఎర్రముక్కాం గ్రామానికి చెందిన పిచ్చుక పాపారావు(68) అనే జీడి రైతు వడదెబ్బకు గురై ఆదివారం మృతి చెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఆదివారం ఉదయం ఇంటి నుంచి భార్య పద్మావతి, కుమారుడు మధుతో కలిసి జీడిపిక్కలు ఏరేందుకు గెడ్డవూరు సమీపంలో ఉన్న తోటకు వెళ్లారు. పనులు పూర్తి చేసుకుని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో ఎండతీవ్రత ఎక్కువగా ఉండటంతో రోడ్డుపై కళ్లు తిరిగి పడిపోయారు. తక్షణమే ఆటోలో ఇంటికి తీసుకెళ్లి స్థానికంగా ఉన్న వైద్యున్ని చూపించారు. వడదెబ్బ అని అనుమానం వ్యక్తం చేసి, హరిపురం ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించారు. అక్కడకి చేరుకునే లోపే పాపారావు మృతి చెందినట్లు వైద్య సిబ్బంది నిర్ధారించారు. మృతునికి బార్య ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఎర్రముక్కాం,గెడ్డవూరు గ్రామస్తులు కోరారు.

# నాలుగు రోజుల్లో ముగ్గురు మహిళల మృతి

**-పోలీసుల దర్యాప్తు**





**శ్రీకాకుళం, ఏప్రిల్ 27(వార్త):** జిల్లాలో నాలుగు రోజుల వ్యవధిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మహిళలు అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడం తీవ్ర కలకలం రేపుతోంది. చేతబడి అనుమానాలు, మానసిక వేదనలు, కుటుంబ విరోధాలు ఈ ఘటనలకు కారణమై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

**చంద్రిక మృతి చుట్టూ అనుమానాలు**

శ్రీకాకుళం జిల్లాకు చెందిన సరస్వతి కుమార్తె వరలక్ష్మికి 15 సంవత్సరాల క్రితం డెంకాడకు చెందిన శ్రీనివాస్ తో వివాహం జరిగింది. వారికి చంద్రిక అనే కుమార్తె ఉంది. చంద్రిక కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా, ఆమెను చేతబడి ప్రభావం నుంచి విముక్తులను చేయడానికి విశాఖపట్నంలోని ఒక చర్చికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ చంద్రిక అనుమానాస్పదంగా మరణించింది.

**ఆత్మహత్యలు..**

చంద్రిక మరణం అనంతరం, సరస్వతి, వరలక్ష్మి డెంకాడ నుండి తమ స్వస్థలమైన శ్రీకాకుళం జిల్లాకు బయలుదేరారు. ప్రయాణ మార్గంలో రాగోలు సమీపంలోని ఒక బావిలో ఇద్దరూ దూకి ఆత్మహత్య చేసుకున్నారు. వారి మృతదేహాలను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వారు ఒకరికొకరు చున్నీలతో కట్టుకుని మరణించడం మరింత అనుమానాస్పదంగా మారింది.

**పోలీసుల దర్యాప్తు**

డెంకాడ పోలీసులు చంద్రిక మరణంపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వారు ప్రాథమికంగా చంద్రిక మరణం అనారోగ్యం వల్లే సంభవించిందని నిర్ధారించారు. అయితే, వరలక్ష్మి, సరస్వతి ఆత్మహత్యలపై వారు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. సరస్వతి మనవరాలు మరణించడం, కుమార్తె భవిష్యత్తుపై ఆందోళన చెందడం వంటి కారణాలతో తీవ్ర మానసిక వేదనకు గురైనట్లు పోలీసులు భావిస్తున్నారు. వరలక్ష్మి భర్త మరో వివాహం చేసుకుని వారిని వదిలి వెళ్లడంతో ఆమె మరింత కుంగిపోయిందని తెలుస్తోంది. పోలీసుల విచారణకు భయపడి తెసిన పరిసరాల్లో మరణించాలని సరస్వతి కుమార్తెతో కలిసి ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. వరలక్ష్మి భర్త మరో వివాహం చేసుకుని వారిని వదిలి వెళ్లడంతో ఆమె మరింత కుంగిపోయిందని తెలుస్తోంది. పోలీసుల విచారణకు భయపడి, తెలిసిన పరిసరాల్లో మరణించాలని సరస్వతి తన కుమార్తెతో కలిసి ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు.

**మృతదేహాల పోస్టుమార్టం**

మరణించిన ముగ్గురు మహిళల మృతదేహాలను పోస్టుమార్టం కోసం తరలించారు. వారికి దగ్గరి బంధువులు ఎవరూ లేకపోవడం, వరలక్ష్మి భర్త దూరంగా ఉండటంతో ఈ విషాదానికి గల కారణాలు ఇంకా పూర్తిగా తెలియాల్సి ఉంది. డెంకాడ, శ్రీకాకుళం పోలీసులు సంయుక్తంగా ఈ కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ వరుస మరణాలు ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతున్నాయి.

**చేతబడి అనుమానాలు**

ఈ ఘటనలు చేతబడి అనుమానాలు, మానసిక వేదనలు, కుటుంబ విరోధాలు వంటి సామాజిక సమస్యలను ప్రతిబింబిస్తున్నాయి. చేతబడి పేరుతో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టేందుకు ప్రభుత్వం, సమాజం కలిసి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



## కుమార్‌నాయక్‌కు సన్మానం

**పలాస, ఏప్రిల్ 27(వార్త):** సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ముఖ్య సలహాదారులు కుమార్ నాయక్ మాష్టారుకి కందుకూరి విశిష్ట పురస్కారం 2025 లభించిన శుభసందర్భంగా సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో కాశీబుగ్గలో ఆదివారం సన్మానం చేశారు. సన్మాన గ్రహీత కుమార్ నాయక్ మాట్లాడుతూ సజీవంగా కళలు ఉండాలంటే మనమంతా ఆదరించాలన్నారు. కార్యక్రమంలో సిక్కోలు జానపద సాహిత్య కళావేదిక అధ్యక్షులు రాపాక ధనరాజు, ఉపాధ్యక్షులు దున్న రామారావు, ప్రచార కార్యదర్శి కుత్తుం వినోద్, పుక్కాళ్ల రాజేంద్ర, తెప్పల అప్పారావు పాల్గొన్నారు.

## నీరు వృథాగా కాకుండా కాపాడుకోవాలి



**పలాస, ఏప్రిల్ 27(వార్త):**వేసవిలో చుక్కనీరు కూడా వృధాగా పోకుండా కాపాడుకోవాలని స్థానిక వార్డు కౌన్సిలర్ తంగుడు ఆశాలత అన్నారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం 26 వ వార్డు గొల్లవీధి లో నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్నందున పలాస శాసన సభ్యురాలు గౌతు శిరీష ఆదేశానుసారం ఆదివారం వార్డు కౌన్సిలర్ తంగుడు ఆషారాణితో పవర్ బోరు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నడిపేన రామారావు, కౌన్సిలర్ ప్రతినిధి తంగుడు హరీ శంకర్, మల్లా ప్రకాశరావు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

# కాశీ గుండాన్ని పరిరక్షించుకుందాం




**పలాస, ఏప్రిల్ 27(వార్త):** ఎంతో పవిత్రమైన కాశీ గుండాన్ని పరిరక్షించుకుందాంని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. ఆదివారం 10వ వార్డులో పర్యటించారు. పురాణ కాలం నుంచీ కూడా ఎంతో ఘనమైన చరిత్రను పొంది ఉన్న కాశీబుగ్గ 10వ, వార్డులో కాశీగుండం శ్రీశ్రీశ్రీ కాశీవిశ్వేశ్వర టెంపుల్, కాశీ "బుగ్గ" కోనేరు, ప్లాట్ఫార్మ్, లోపల-బయట, పరిసర ప్రాంతం లో గల పారిశుధ్య స్థితిగతులను ఆశాంతం క్షేత్రస్థాయిలో కలియ తిరుగుతూ పరిశీలించి, అభివృద్ధి ప్రణాళికలను రచించేందుకు, కాశీగుండం చరిత్రను ఆరా తీశారు . ప్రత్యేక పారిశుధ్య పనులలో భాగంగా కాలువల డీసిల్టేషన్ పనులలో భాగంగా కాలువలలో పేరుకుపోయిన సిల్టును రిమూవ్ చేయించడానికి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ ( డీజిల్ స్టేషన్ ఆఫ్ డ్రైన్స్) లో భాగంగా కాశిబుగ్గ రైల్వే గేట్ డౌన్ మేజర్ డ్రైన్ చివరి భాగమున సిల్ట్ ను కమిషనర్ పర్యవేక్షణలో తొలగించారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్లు ఉదయ్ కుమార్, వెంకటేష్, శానిటరీ సూపర్వైజర్లు సోమేశ్వరరావు, మోహన్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య పరీక్షలు




**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 27(వార్త):** మండపల్లి శారద ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఆదివారం సంబవామి చారిటిబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శ్రీకాకుళం శంకర్ ఐ ఫౌండేషన్ సౌజన్యంతో నిర్వహించిన శిబిరానికి మండపల్లి పరిసర ప్రాంతాల గ్రామస్తులు హాజరయ్యారు. డాక్టర్ అంజలి, డాక్టర్ శివ ప్రసాద్, పరిక్షలు నిర్వహించారు. అనంతరం 26 మందికి ఆపరేషన్ నిమిత్తం శ్రీకాకుళం శంకర్ ఐ హాస్పిటల్ కు తీసుళ్లారు. కార్యక్రమంలో చైర్మన్ కోట రామారావు ప్రిన్సిపాల్ కోట తేజేశ్వరి,మేనేజర్ పూర్ణ చంద్రరావు సమన్వయ కర్త టి. రామారావు, అనిల్ సాహు, పాతిర్ల వల్లభరావు పాల్గొన్నారు.

# జిల్లా ఖ్యాతిని చాటి చెప్పిన జ్యోషిత

**-రూ.10వేల ప్రోత్సాహకం అందజేత**
**-అభినందించిన జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య**



**మందస, ఏప్రిల్ 27(వార్త):** ఇటీవల విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాలలో 600 మార్కులకు 597మార్కులు సాధించి, రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు పొందిన కంచరాన జ్యోషితను జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎస్.తిరుమల చైతన్య అభినందించారు. మందస మండలం, హరిపురంలోని జ్యోషిత గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోషిత 597మార్కులు సాధించి శ్రీకాకుళం జిల్లా ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో చాటి చెప్పిందన్నారు. తల్లిదండ్రులు లేపాక్షి, మాధవరావులు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, హరిపురంలో చదివించడం వల్ల ప్రజల్లో ప్రభుత్వ విద్యపై నమ్మకాన్ని పెంచే విధంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జ్యోషితకు పదివేల రూపాయలు నగదు బహుమతిని వ్యక్తిగతంగా డీఈవో అందజేశారు. ఉన్నత చదువులు చదవటానికి పూర్తి సహకారాన్ని అందజేస్తామని తల్లిదండ్రులకు భరోసానిచ్చారు. పదవ తరగతి ఫలితాలుతో పాటు హై స్కూల్ ప్లస్ ఇంటర్మీడియట్ విద్యార్థులలో పి.కరిష్మా 955మార్కులతో జిల్లాలో రెండవ స్థానం సాధించడానికి కారణమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్, హరిపురం ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా అభినందిస్తూ అన్ని సౌకర్యాలతో, పూర్తిస్థాయి ఉపాధ్యాయులున్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. మండల విద్యాశాఖ అధికారి ఎం.లక్ష్మణరావు మాట్లాడుతూ వరుసగా రెండు సంవత్సరాల నుండి మందస మండలానికి పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు రావడం ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.చక్రధరరావు, ఎల్.సాంబమూర్తి, జి.కోదండరావు, కె.రమేష్, జి.రమేష్ , బి. కృష్ణారావు, సంతోష్ కుమార్ పండా, ఎస్.రేణుక, ఎస్.స్వప్న, డి.ఈశ్వరరావు, కె.జయరాం, పి.కొండలరావు, జె.సోమేశ్వరరావు, టి.సోమేశ్వరరావు, టి.తిరుపతిరావు, ఎం.శ్రీనివాసరావు, కె.సుందరరావు, పి.ధనుంజయరావు ,ఎన్.సురేష్ కుమార్, కె.శాంతి కుమారి, ఎస్.సోమనాథ్, ఆర్.సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అశోక్‌కు సన్మానం

**సోంపేట, ఏప్రిల్ 27(వార్త):** సోంపేటలో నెలకొన్న 22ఏ నిషేధ భూముల సమస్యకు పరిష్కారం కల్పించడంలో కీలక పాత్ర పోషించిన ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌కు జలంత్ర సోంపేటలోని మహదేవి పేట, సూర్య వాసవీధి, పట్టుశాలి వీధి, జలంత్ర జాలరవీధులు ప్రజలు ఆదివారం సన్మానించారు. ఈ వీధి వాసులు ఎదుర్కొన్నటువంటి 22ఏ పోరంబోకు భూ సమస్య పరిష్కార విషయంలో అత్యంత చొరవ, శ్రద్ధతో అధికారులను సమన్వయపరుస్తూ సమస్య పరిష్కారానికి డాక్టర్ అశోకబాబు, మాజీమంత్రి శివాజీ తీవ్ర కృషి చేశారని కొనియాడారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సన్మానించారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఘనంగా అన్నదానం

**శ్రీకాకుళం, ఏప్రిల్ 27(వార్త):** శ్రీకాకుళం నగర పరిధి పెద్ద మార్కెట్ వద్ద శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గ్రొండు శంకర్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలను భక్తులకు వడ్డించి, స్వీకరించారు. కార్యక్రమంలో వర్తక సంఘం ప్రెసిడెంట్ కోరాడ హర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.





## పహల్గాం మృతులకు నివాళి

**మందస, ఏప్రిల్ 27(వార్త):** పహల్గామ్ లో ఉగ్రవాదులు కాల్పులు జరిపి అమాయక ప్రజలను కాల్చి చంపారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని మందసలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. యువకులు, చిన్నారులు, విద్యార్థులు, మహిళలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారతీయులుగా మన అందరం కలసికట్టుగా నిరసన తెలియజేయడం, చనిపోయిన వారి ఆత్మలకు శాంతి కలగాలని, వారి కుటుంబాలకు మనం అండగా ఉంటాం అనే భావన కలుగచేయడానికి ర్యాలీ నిర్వహించినట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం బస్ స్టాండ్ లో మానవహారం నిర్వహించారు. సూర్యోదయ స్కూల్ ఆధ్వర్యంలో రాజకీయాలకు అతీతంగా దేశభక్తి భావన ఉన్న అందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జులై 5కు జాతీయ లోక్ అదాలత్ వాయిదా

**పలాస, ఏప్రిల్ 27(వార్త):** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఉత్తర్వుల ప్రకారం మే 10న జరగాల్సిన జాతీయ లోక్ అదాలత్ జులై 5వ తేదీకి వాయిదా పడినట్టు పలాస జూనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంఘం అధ్యక్షురాలు యు.మాధురి తెలిపారు. న్యాయవాదులు కక్షిదారులు, పోలీసులు, ఎక్సైజ్ సిబ్బంది గమనించి సంబంధిత చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

## తిరుపతిలో గాన కచేరికి ఎంపిక



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 27(వార్త):** ఈనెల 29న తిరుమల తిరుపతి దేవస్థానంలో వెంకటేశ్వర గానామృతం ఆస్థాన మండపం తిరుమల తిరుపతి దేవస్థానం స్వామి అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో ఇచ్ఛాపురం కళాకారులు వెంకటేశ్వర భక్తి రంజని బృందం చిన్నా గురు స్వామి ఆధ్వర్యంలో అక్షయ తృతీయ ఉత్సవాలలో భాగంగా ఆ శ్రీనివాసుని చెంత భక్తి గీతాలాపన కార్యక్రమంకి ఎంపిక చేశారు. గాత్రంపై చిన్నాగురుస్వామి, జయలక్ష్మి పట్నాయక్, హైమ, గుణ, దేవా, యజ్ఞానంద్, శరణ్యశ్రీ, దీక్షిత, కీబోర్డుపై హేమంత్‌కుమార్ బాడిత్య, తబలా సహకారం నిత్యానంద్ బాడీత్య పాల్గొంటున్నారు. సంవత్సరానికి గానామృతానికి రెండుసార్లు మా బృందానికి అవకాశం కల్పిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యానికి వెంకటేశ్వర కళాబృందం ధన్యవాదములు తెలిపారు.

## ఐటీడీఏ లేకపోవడానికి గత ప్రభుత్వమే కారణం

**మెళియాపుట్టి, ఏప్రిల్ 27(వార్త):** జిల్లాకు ఐటీడీఏ లేకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని రాష్ట్ర టీడీపీ గిరిజన కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ మండల ఉపాధ్యక్షులు బైరిసింగి దినకరావు తెలిపారు. ఆదివారం నాడు స్థానిక విలేకరులకు ఓ ప్రకటన ద్వారా తెలియజేస్తూనే, కొంతమంది వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు ఐటీడీఏ కావాలని ఇప్పుడు డిమాండ్ చేస్తుండడం విడ్డూరంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో స్థానిక శాసనసభ్యులు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఇదే విషయమై ఐటిడిఏ మెళియాపుట్టిలో ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, ప్రభుత్వం దీనిపై స్పందిస్తూ మెళియాపుట్టి మండల కేంద్రంలో ఐటిడిఏ ని ఏర్పాటు చేయనున్నట్లు అసెంబ్లీలో ప్రతిపాదించడం అందరికీ విధితమేనన్న విషయాన్ని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జిల్లాల పునర్విభజన చేపట్టేటప్పుడు కనీసం గిరిజనుల అభిప్రాయాలు సైతం గత ప్రభుత్వం తీసుకోలేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తూనే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం మెళియాపుట్టిలో ఐటీడీఏ ఏర్పాటు విషయమై అన్ని వర్గాల వారి అభిప్రాయాలు తీసుకుని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాల పునర్విభజన వల్ల శ్రీకాకుళం జిల్లాలో గిరిజన ప్రజానీకానికి లాభం కంటే నష్టమే ఎక్కువగా ఉందన్న విషయాన్ని పలువురు తెలుసుకొని మాట్లాడాలని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మారుమూల గిరిజన పల్లెలకు సైతం రహదారి సౌకర్యం మెరుగుపరచడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పన తదితర ఇతర సౌకర్యాలను సైతం ప్రస్తుత ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో డోలి మోతలువంటి పరిస్థితులు భవిష్యత్తు కాలంలో ఉండకూడదనే ఉద్దేశంతో కొండపైన గ్రామాలకు సైతం రహదారులును ఈ ప్రభుత్వం వేయిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వంతోనే గిరిజన ప్రాంతాలభివృద్ధితో పాటు గిరిజనులును అన్ని రంగాలలో రాణించడం తోపాటు ఆర్థికంగా జరిగేలా ముందుకు సాగుతుందన్నారు. దినకర్ తో పాటు గిరిజన సంఘం నాయకులు నారాయణ పలువురు గిరిజనులు తదితరులు ఉన్నారు.



# కృషి, పట్టుదల ఉంటే అవకాశాలు మన వెంటే

**-శాసనసభ్యుడు గొండు శంకర్**
**-పురుషుల డిగ్రీ కళాశాలలో మెగా జాబ్‌మేళా**
**-20 ప్రముఖ కంపెనీలు..1022 ఉద్యోగాలు**



**శ్రీకాకుళం, ఏప్రిల్ 27(వార్త):** కృషి, పట్టుదల ఉంటే ఉద్యోగ అవకాశాలు మన వెంటే వస్తాయని శ్రీకాకుళం శాసన సభ్యులు గొండు శంకర్ అన్నారు. యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందని పేర్కొన్నారు. ఆదివారం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా. కణితి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ జాబ్ మేళా కి ముఖ్య అతిదిగా శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో సుమారు 20 ప్రైవేట్ కంపెనీలు 1022 ఉద్యోగాల భర్తీ చేయనున్నాయి. ఈ సందర్భంగా శాసన సభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ శ్రీకాకుళం నియోజకవర్గంలో స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చదువుతో పాటు ప్రతి ఒక్కరిలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు యువతకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు చేపడుతున్నారని వివరించారు. ఇప్పటికి వరకూ 2,789 అభ్యర్థులు తమ పేర్లనువ్వు నమోదు చేసుకున్నారని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి బుడగట్ల పాలెంలో జరిగిన సభలో హామీ ఇచ్చారన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్తే మన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడులా గొప్ప విజయం సాధించడం సాధ్యమౌతుందని, యువత లక్ష్యసాధన దిశగా చిత్తశుద్ధితో కష్టపడి పని చేస్తే ఎంతటి కష్టతరమైన పనికూడా విజయవంతం అవుతుందన్నారు. పని చేసే ఉద్యోగంలో కూడా యువతీ, యువకులు బాధ్యతతో, అంతఃకరణ శుద్ధితో పని చేసి, సంస్థకు, కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. జీవితంలో ఏదైనా సాధించాలనే కసి, తపన, లక్ష్యం ఉండాలని ఉద్యోగం చిన్నదా, పెద్దదా అనే ఆలోచన కంటే ముందు జీవితంలో స్థిరపడాలనే లక్ష్యం ఉండాలన్నారు. కొంత కాలం కష్టపడితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సమాజాన్ని తెలుసుకునేందుకు ఒక అడుగు బయటపెట్టి బాహ్య ప్రపంచాన్ని చూస్తే ఎన్నో అవకాశాలు లభిస్తాయన్నారు. నైపుణ్యాలు పెంపొందించుకుంటే మంచి అవకాశాలు లభిస్తాయని సూచించారు. జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి సాయి కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల నుంచి నిరుద్యోగ యువతీ యువకులు హాజరయ్యారని, అందరూ కూడా ఈ జాబ్ మేళాలని సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు. మెగా జాబ్ మేళా నిర్వహణకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన శాసన సభ్యులు గొండు శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమల నిర్మాణానికి కొంతమంది వ్యతిరేకిస్తున్నారని, ఇటువంటి చర్యలకు అందరూ ఖండించి, పరిశ్రమల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. షిప్ భవన, ఫిష్ లేండింగ్ నిర్మాణానికి అన్ని విధాల కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో జిల్లా తెలుగుయువత అధ్యక్షులు దాసునాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు మాధవరపు వెంకటేష్, సీనియర్ నాయకులు రమణ మాదిగ, టిడిపి బిసి సెల్ పట్టణ అధ్యక్షులు ఉంగటి రమణమూర్తి, జిల్లా ఉపాధి అధికారిణి కె. సుధ, జిల్లా పౌర సంబంధాల అధికారి కె. బాల మాన్ సింగ్, వివిధ కంపెనీల ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నరేంద్ర జన్మదిన వేడుకలు



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 27(వార్త):** మాజీ పి ఎ సీ ఎస్ అధ్యక్షులు నర్తు నరేంద్ర యాదవ్ జన్మదినాన్ని సురంగి రాజా మైదానంలో ఘనంగా జరుపుకున్నరు. నరేంద్ర సేన సభ్యులు ఉదయం ఇచ్ఛాపురం ఇలావేల్పు స్వేచ్ఛావతి అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు జరిపించి అనంతరం అభిమానులు కార్యకర్తలు మధ్య కేక్ కట్ చేసి సేవా కార్యక్రమాలు చేసారు. అనంతరం రాగోలు జేమ్స్ ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహించారు 54 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న జడ్పీ ఛైర్పర్సన్ పిరియ విజయ నరేంద్ర యాదవ్ ని కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ మాజీ చైర్మన్ సల్ల సుగుణ దేవరాజ్ ఇచ్ఛాపురం ఎంపీపీ బోర పుష్ప కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి మందస ఎంపీపీ డొక్కార దానయ్య పలాస ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయి కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, ఇచ్ఛాపురం జడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ కంచిలి జడ్పీటీసీ ప్రతినిధి ఇప్పలి క్రిష్ణా రావు సోంపేట జడ్పీటీసీ ప్రతినిధి పలాసాపురం సర్పంచ్ తడక జోగారావు జిల్లా వైసీపీ క్రిస్టియన్ మైనారిటి సేల్ అధ్యక్షులు ప్రత్తి అన్వేష్ వైసీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గం యువజన అధ్యక్షులు నర్తు ప్రేమ్ కుమార్ యాదవ్ ఇచ్ఛాపురం మాజీ పి ఎ సీ ఎస్ అధ్యక్షులు దీర్ఘసి ధర్మారావు రాపాక చిన్నారావు మాజీ ఎ.ఎం.సీ చైర్మన్ నూతలపాటి బాబురావు బదకళ మోహన్ రావు వైస్ చైర్మన్ యలమంచి నీలయ్య రాజనీ కుమార్ దొలాయి స్వర్ణబారతీ విద్యాసంస్థల చైర్మన్ చాట్ల తులసిదాస్ రెడ్డి తలగాన శంకర్ మామిడి మాదవరావు మున్సిపాలిటీలో ని కౌన్సులర్స్ నీలాపు ఢిల్లీ బచ్చు జగన్ రెడ్డి ఆదిరెడ్డి పరపటి కోటి మంజులత రెడ్డి పిలక విజయ్ వైస్ చైర్మన్ ప్రతినిధి ఉలాల శేషు యాదవ్ కారింగి మోహన్ రావు దట్టి అజయ్ పలికల జయరాం కొనపల సురేష్ మద్దు సర్వేశ్వర్ రావు వెంకారావు బద్రి ప్రకాష్ గునియా రవిప్రదా బడ్డాయి మురళి కారాగాన వల్లబరావు మద్దిల ఈశ్వర్ రావు పాండవ శేఖర్ నాలుగు మండలాల వైస్ ఎంపీపీ లు సర్పంచులు నర్తు వరప్రసాద్ రావు నీలాపు సారధి తులసీరామ్ రెడ్డి పిట్ట విశ్వనాథం దుక్క ధనలక్ష్మి గుజ్జు ఢిల్లీరావు నీలాపు జగదీష్ రెడ్డి ప్రియా బుడ్డ కాళ్యాణ్ ఎంపీటీసీ కాళ్ల గోపి యాదవ్ సాలిన ఢిల్లీ యాదవ్ డొక్కరి బలరాం బోండాడ వైకుంఠరావు పాల్గొన్నారు.

# మత్స్యకార భరోసా మాకెందుకు నిలిపేసారు!

**-జెడ్పీ ఛైర్ పర్సన్ ముందు కపాసుకుద్ది వాసులు ఆవేదన!**
**-కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని వినతి**



**సోంపేట, ఏప్రిల్ 27(వార్త):** ప్రభుత్వం వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు భరోసా పేరుతో అందించే ప్రభుత్వ సహాయాన్ని మాకు ఎందుకు చెల్లించలేదో అర్థం కావడం లేదని పలువురు మత్స్యకారులు శ్రీకాకుళం జెడ్పీ ఛైర్ పర్సన్ పిరియా విజయ ,ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ లను కపాసుకుద్దిలో కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులందరికీ ఈ పథకాన్ని అందిస్తున్నామని చెప్పి మా గ్రామంలోనే 59 మందికి పథకం అందించకుండా రాజకీయ కారణాలతో నిలిపి వేసారని , ఆదివారం వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ పథకం తమకు ఎందుకు మంజూరు కాలేదని సంబంధించిన అధికారులకు అడిగిన వారి నుంచి స్పందన లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మా సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారాన్ని కృషి చేయాలని ఈ సందర్భంగా బాధితులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే దమయంతి , వైఎస్ఆర్సిపి నేతలు కాయ భీమసేను , లకల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## రక్తదానం చేసిన గిరిబాబు రెడ్డి

**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 27(వార్త):** ఎం.తోటూరు లో నివసిస్తున్న పాతిర్ల గిరి బాబు రెడ్డి (బ్లడ్ గ్రూప్ - ఏ నెగిటివ్) తలసేమియా పిల్లలు కోసం, కిడ్నీ పేషెంట్స్ కోసం మరియు గర్భిణీ స్త్రీల కోసం అనేకసార్లు రక్తదానం చేశారు. అలానే అనేక సేవాకార్యక్రమాలకు తన వంతు సహాయాసహకారాలు అందిస్తున్న పాతిర్ల గిరి బాబు రెడ్డి ని జి ఎస్ ఫౌండేషన్ , ప్రాణదాత బ్లడ్ బ్యాంకు , న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మరియు జేమ్స్ నర్తు నరేంద్ర జన్మదిన శుభసందర్బంగా చేతులు మీదగా సన్మానం చేయటం జరిగింది.





# ఎండినది

- -ఇసుకదొంగలదాహానికి బాహుదా బలి
- -చుక్క నీరు లేక అల్లాడుతున్న ఇచ్ఛాపురం మున్సిపాలిటీ
- -మేమేం చేస్తామంటున్న పాలకవర్గం
- - పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం
- -కేంద్ర మంత్రి చెప్పినా చీమకుట్టినట్లు కూడా లేని వైనం



**ఇచ్ఛాపురం, ఏప్రిల్ 27 (వార్త):** మున్సిపాలిటీ ప్రజలకు తాగునీరు అందించే ఏకైక వరప్రదాయని బాహుదనది పూర్తిగా ఎండినది. గత నెల రోజులుగా మున్సిపాలిటీ ప్రజలు తాగునీరు లేకుండా అల్లాడుతున్నారు .ప్రస్తుతం బాహుదా నది జంగిల్ పరిస్థితి చూస్తే ఒకప్పుడు ఇక్కడ నది ఉండేది అని చెప్పుకునే దుస్థితి నెలకొంది .దీని అంతటికీ కారణం ఇసుక దొంగల దాహం. వారి దాహానికి జలం కూడా ఎండిపోయింది .నదిలో ఏమాత్రం ఇసుక లేకుండా చేయడంతో పూర్తిగా నీరు లేకుండా ఇంకిపోయింది .భావితరాల మీద ఆశ లేని ఓ నాయకుడు ఇసుక దాహానికి సుమారు 40,000 జనాభాకు నీరు లేని శాపం గా మారింది .మున్సిపాలిటీ పరి 40,000 పైచిలుకు జనాభా ఉండగా ఎస్ పేట పురుషోత్తపురం ఒకటి రెండు మరియు మూడు వార్డుల కు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. రక్త కన్న 18 19 మరియు 20 వార్డు లకు ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మించిన నీటి సరఫరా జరగడం లేదు. మిగిలిన 17 వార్డులకు ట్యాంకర్ల ద్వారా మాత్రమే జరుగుతుంది. 17 వార్డులకు పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా చేయాల్సిన కనీస బాధ్యత మున్సిపాలిటీ పాలకవర్గంపై, అధికారి యంత్రాంగం పై ఉంది. తాగునీరు , వీధిలైట్లు, రోడ్లు కాలువలు ఇది మున్సిపాలిటీ పాలకవర్గం అధికార యంత్రాంగం ప్రజలకు కల్పించాల్సిన కనీస మౌలిక వసతులు. ఈ కాస్త పని కూడా చేయకుండా రాజకీయాల కోసం మాత్రమే ఆరాటం అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రతి ఏటా నది లో రివర్ బండి పేరుతో తాత్కాలిక అడ్డుగోడ జనవరిలో నిర్మించేవారు. ఈ నిర్మాణం కూడా మున్సిపాలిటీ నాయకులకు కామదేనువు లా మారేది .ప్రతి ఏట రెండు లక్షలు గట్టు కోసం కేటాయించడం నామమాత్రం పనులు చేసి చేతులు దులుపుకోవడం పరిపాటి అయ్యింది. కొద్దిపాటి వాన వచ్చిన గట్టుకొట్టుకుపోవడం వారికి కల్పతరువుగా మారింది. శాశ్వత గట్టు నిర్మాణానికి ఇరిగేషన్ పరిధిలో సాధ్యం కాదు, ఇదే వారి పాలిట వర ప్రసాదంగా మారింది. ఈ ఏడాది ఆలస్యంగా అడ్డు కట్ట నిర్మాణానికి చర్యలు తీసుకోవడం మున్సిపాలిటీ కి శాపంగా మారింది. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు నీటి దుస్థితిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్ధానం ప్రాజెక్టు ద్వారా నీటి సరఫరా చేయాలని చర్యలు తీసుకోవాలని చెప్పినప్పటికీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ట్యాంకర్ ల ద్వారా అదనపు నీటి ని సరఫరా చేయాలని చెప్పినప్పటికీ షార్ట్ టెండర్లు ద్వారా గాని నామినేషన్ పద్ధతిలో గాని ట్యాంకర్లు కేటాయించలేదు. కేవలం పలుకుబడి ఉన్న కౌన్సిలర్లకు మాత్రమే రోజుకి రెండు లేదా మూడు ట్యాంకర్లు నీటి సరఫరా చేస్తున్నారు. మున్సిపాలిటీలో ప్రజల దాహం కేకలతో అల్లాడిపోతున్న ఎవరికీ చీమకుట్టినట్టు కూడా లేదు. ఇటీవల 8వ వార్డుకు చెందిన ఓ కార్యకర్త తమ ప్రాంతంలో నీరు రావడంలేదని ఫోన్ చేస్తే మాకు కూడా నీరు రావడం లేదని మేము ఎవరికి చెప్పుకోవాలని మేము కూడా వాటర్ కేనె లు తెచ్చుకుంటున్నామని వ్యంగ్యంగా మాట్లాడటం చర్చనీయాంశం అయింది .బాధ్యతగల పదవిలో ఉండి మున్సిపాలిటీ ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కనీస విద్యుక్త ధర్మం .అటువంటిది నెల రోజులుగా నీరు లేక ప్రజలు అల్లాడిపోతున్న ఎటువంటి చర్యలు లేవు. రానున్న మే నెలలో ఇంకా ఎండల తీవ్రంగా ఉంటాయి. ఈ దుస్థితి ఏ వైపరీత్యానికి దారి తీస్తుందని ఆందోళన చెందుతున్నారు. నది కి ఇటువంటి దుస్థితి రావడానికి కారణం కేవలం ఇసుక దొంగల పనే ,నారు పోసేవాడే నీరు పోస్తాడు అంటారు. అటువంటి నారు పొసే వాడే ఇక్కడ నీరు లేకుండా చేశాడు అనే విమర్శలు ఉన్నాయి. నదీ భూగర్భంలోని 10 అడుగుల వరకు ఇసుక కోసం గుల్ల చేసి తవ్వి కోట్ల రూపాయలకు పడగలెత్తడంతో ఇప్పుడు నీరు అందక ప్రజల అవస్థలు పడుతున్నారు అయినా ఇవేవీ పట్టడం లేదు. తమ రాజకీయాలే వారికి కావాలి. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి పూర్తి స్థాయిలో నీటి సరఫరా కు చర్యలు తీసుకోవాలని సర్వత్ర కోరుతున్నారు.



## ఉపాధి పనులు తనిఖీ చేసిన నేషనల్ టీం

**మందస, ఏప్రిల్ 27(వార్త):**మందస మండలంలో జరుగుతున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను నేషనల్ లెవెల్ మోనటరింగ్ టీం తనఖీ చేసింది. ఈ బృందంలో ప్రాజెక్టు అధికారి కిరణ్బధి(న్యూఢిల్లీ), టెక్నికల్ అధికారి అజయ్ ప్రతాప్ సింగ్ (న్యూఢిల్లీ), డ్వామా పీడీ బి.సుధాకరరావు(శ్రీకాకుళం) ఉన్నారు. సాబకోటలో బీటీరోడ్డు, చీపిలో రెండు బీటీరోడ్డులు, జిల్లుండలో సీసీరోడ్డు, భేతాళపురంలో బీటీరోడ్డు, ఫారంపాండ్ పనులను పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకుని, నాణ్యతను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీఓ ఎన్.రమేష్ నాయుడు, ఏపీఓ బి.వి.హరికృష్ణ, పంచాయతీ రాజ్ ఏఈ, ఐటీడీఏ ఏఈ, ఈసీ చింతా సురేష్ వర్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.









## సమాజాన్ని మేల్కొపేది .. జర్నలిస్టులే

- - శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్
- - అట్టహాసంగా ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ జర్నలిస్టు జిల్లా మహాసభలు

**శ్రీకాకుళం, ఏప్రిల్ 27 (వార్త):** ప్రజలను అన్ని రంగాల్లో చైతన్యం చేస్తూ సమాజాన్ని మేల్కొపేది జర్నలిస్టులేనని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని అంబేద్కర్ జంక్షన్ రెవెన్యూ అతిథి గృహంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ జిల్లా మహాసభలను ఆదివారం అట్టహా సంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా ఉంటూ వారి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి చేరవేయడంలో జర్నలిస్టల పాత్ర కీలకమైనదన్నారు. సమాజంలో న్యాయవ్యవస్థ, రాజకీయాలు, ప్రజలు, జర్నలిజం నాలుగు స్తంభాలని, జర్నలిజం అంటే ప్రజల్లోనూ, అధికారు ల్లోనూ ఎంతో గౌరవం ఉందని తెలిపారు. ఈ వృత్తికి మరింత గౌరవం తెచ్చేలా జర్నలిస్టులు నడుచుకోవాలని చెప్పారు. జర్నలిజం గౌరవంగా, పవిత్రంగా భావించబడే ఒక రంగం అని తెలిపారు. ఇది సమాజానికి సమాచారాన్ని అందించే ఒక బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, జర్నలిజం సమాజంలో ఒక



ముఖ్యమైన పాత్రను పోషిస్తుందని, ప్రజాస్వామ్యానికి జర్నలిజం అవసరం అని అన్నారు. జర్నలిజం సమాజానికి సమాచారం అందించడం ద్వారా ప్రజలను అవగాహన కలిగించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. ఇది రాజకీయాలను పర్యవేక్షిస్తుందని, ప్రజలకు సమాచారం అందించడం ద్వారా అవినీతిని నిరోధిస్తుందని, జర్నలిజం ఒక ముఖ్యమైన బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, దీనిని గౌరవించవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546